

సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శ్రీధర్ రెడ్డి.

మిగతా 2లో




ఆదివారం 9 నవంబర్ 2025 | పేజీలు : 10

# ఎన్ఎచ్ 161 ను దిగ్బంధించిన పత్తి రైతులు



మిగతా 2లో



# రాబోయే మూడేళ్లు కాంగ్రెస్ గవర్నమెంట్ ఉంటుంది

... ఇంకా మూడేళ్లు ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ఉంటారు

... నవీన్ యాదవ్ ను ఎమ్మెల్యే గా గెలిపియ్యండి

... జూబ్లీహిల్స్ ఓటర్లకు జగ్గారెడ్డి విజ్ఞప్తి

మిగతా 2లో

# సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శ్రీధర్ రెడ్డి

**కొండాపూర్ ప్రజా జ్యోతి**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మాజీ మెంబర్ సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి హైదరాబాదులో వారి నివాసానికి వెళ్లి ముఖ్యమంత్రిని ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భగవంతుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కల్పించాలని నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజల యొక్క సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న మీకు భగవంతుడు ఇంకా శక్తిని ఆరోగ్యాన్ని ఇవ్వాలని తెలంగాణ ప్రజలకు సేవ చేసే భాగ్యం భగవంతుడు మీకు కల్పించాలని మరోసారి భగవంతుని ప్రార్థిస్తూ వేడుకున్నారు.

# రాబోయే మూడేళ్లు కాంగ్రెస్ గవర్నమెంట్ ఉంటుంది

**సంగారెడ్డి, నవంబర్ 8, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**
రాబోయే మూడేళ్లు రాష్ట్రంలో కాంగ్రెస్ గవర్నమెంట్ ఉంటుందని, అలాగే ఇంకా మూడేళ్లు ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ఉంటారని, అయితే జూబ్లీహిల్స్ నుంచి నవీన్ యాదవ్ ను ఎమ్మెల్యే గా గెలిపించి, నియోగార్గ అభివృద్ధిని చూడాలని జూబ్లీహిల్స్ ఓటర్లకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జగ్గారెడ్డి మాట్లాడుతూ బస్తి లో పుట్టి, బస్తి లో పెరిగిన వ్యక్తి నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని అలాగే ఉరికే గుర్రం లాంటి నవీన్ యాదవ్ ను గెలిపించుకుని మీ పనులు చేయించుకోవాలని నియోజకవర్గ ప్రజలను ఆయన కోరారు. నవీన్ యాదవ్ అందరికి సుపరిచితుడని మీరు నవీన్ యాదవ్ ను గెలిపిస్తే ఇంటోడు అవుతాడు, ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి ని గెలిపిస్తే పాలోడవుతాడని అన్నారు.

నవీన్ యాదవ్ గెలిస్తే సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లి పనులు చేయించుకొస్తడని అందుకే ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి గెలిస్తే ధర్నాలు, రాస్తారోఖోలకు పరిమితమవుతాడ తప్ప పనులు కావని ఆయన సూచించారు. ఈ విషయాన్ని జూబ్లీహిల్స్ నియోజవర్గ ఓటర్లు ఆలోచన చేయాలన్నారు.

కేటీఆర్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ను తన రాజకీయ ఉనికి కోసం వాడుకుంటున్నాడని, కేసీఆర్ వారసత్వాన్ని తీసుకునేందుకు కేటీఆర్ ఈ ఉప ఎన్నికలను వాడుకుంటూ కాంగ్రెస్ పార్టీ పై దుష్ప్రచారం చేస్తున్నాడన్నారు.

కేటీఆర్ మాటలను జూబ్లీహిల్స్ ప్రజలు నమ్మొద్దని, కాంగ్రెస్ పార్టీ పై సోషల్ మీడియా లో వచ్చే దుష్ప్రచారాలను జూబ్లీహిల్స్ ఓటర్లు నమ్మొద్దని, కాంగ్రెస్ పార్టీ నవీన్ యాదవ్ కు భారీ మెజార్టీతో జూబ్లీహిల్స్ ప్రజలు గెలిపిస్తారని నమ్మకం ఉందని ఆయన ఆశ భవాని వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్ 161ను దిగ్బంధించిన పత్తి రైతులు

- తాడ్ దాన్ పల్లి టోల్ ప్లాజా వద్ద 2కి.మీల మేర నిలిచిన వాహనాలు
- కేంద్రం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై రైతన్నల కన్నెర్ర
- ఎకరాకు 07 క్వింటాళ్ల పత్తి కొనుగోలు విధానం రద్దుచేసి, 12 క్వింటాళ్ల కొనుగోలు చేయాలి
- రైతులను ఆదుకునేందుకు పత్తిలో తేమ శాతం 20 ఉన్నా సిసిఐ ద్వారా కొనుగోలు చేయాలి
- కిసాన్ కపాస్ ఆప్ తో రైతులు ఇబ్బందులు పడుతున్నరు
- స్లాట్ బుకింగ్ విధానం రద్దుచేయాలి
- రైతులకు అవగాహన లేక నష్టపోతున్నారు
- ఎల్-1, ఎల్-2 విధానం రద్దు చేసి పాత పద్ధతిలో కొనుగోల్లు చేపట్టాలి
- రాస్తారోకో సందర్భంగా రైతు సంఘాల నాయకుల డిమాండ్



అందోలు, నవంబర్08, (ప్రజాజ్యోతి):

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తెలంగాణ పత్తి పంట రైతన్నలకు జరుగుతున్న అన్యాయానికి నిరసనగా అందోల్ నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన రైతులు శనివారం తాడ్ దాన్ పల్లి టోల్ ప్లాజా వద్ద జాతీయ రహదారిని దిగ్బంధం చేశారు. రైతులు నిర్వహించిన ఈ రాస్తారోకోలో వందలాది మంది రైతులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుకు సంకెళ్లు వేసిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ.. జై జవాన్ జై కిసాన్.. రైతుల ఐక్యత వర్ధిల్లాలి..అంటూ నినాదాలు చేశారు. సీసీఐ ద్వారా పత్తి పంట కొనుగోలు చేసే విషయంలో కొత్త నిబంధనల పేరుతో మెలక పెట్టి, దళారులకు లబ్ధి చేకూర్చేలా రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ రైతుల నడ్డి విరుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వ్యతిరేకిస్తూ చేపట్టిన రాస్తారోకోలో రైతులు మాట్లాడుతూ..రైతులకు రాజకీయాలతో సంబంధం లేదు. పార్టీలకు అతీతంగా రైతులమంతా రోడ్డు ఎక్కవలసిన పరిస్థితి ఏర్పడిందని పత్తి రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్-1 ఎల్-2 ఎల్-3 విధానం వల్ల రవాణా ఖర్చులు పెరిగి రైతులు నష్టపోతున్నారని, రైతులకు స్థానికంగా అందుబాటులో ఉన్న జిన్నింగ్ మిల్లుల్లో పత్తిని అమ్ముకునేందుకు వెసులుబాటు కల్పించాలి కోరారు. ఈ సంవత్సరం కురిసిన అధిక వర్షాల కారణంగా పత్తిలో తేమశాతం పెరిగిందని, గతంలో నిర్ధారించిన 10 నుంచి 15 శాతం కంటే ఈసారి 15నుండి 20 శాతం వరకు తేమ వస్తుంది. కాబట్టి పత్తి రైతులను ఆదుకునే విధంగా పత్తిలో తేమశాతం 20 ఉన్నా రైతుల నుండి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు వేసిన పంటల వివరాలను తెలంగాణ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏఈఓ లు ప్రత్యక్షంగా ఫీల్డ్ విజిట్ చేసి నమోదు చేసే సమయంలో పూర్తి వివరాలు ప్రభుత్వానికి పంపిన తర్వాత కూడా రైతులు పంటను అమ్ముకునే సమయంలో ప్రత్యక్షంగా రైతులు హాజరు కావాలనే నిబంధన పెట్టడం ఎందుకని ప్రశ్నించారు. సీసీఐ ద్వారా ఎకరాకు 07 క్వింటాళ్ల మాత్రమే కొనుగోలు చేయడం ద్వారా రైతులు మిగిలిన పంటను అమ్ముకోవడానికి దళారులను ఆశ్రయించే పరిస్థితి ఏర్పడిందన్నారు. దీనిని అదునుగా చేసుకొని దళారులు రైతుల నుండి తక్కువ ధరకు పంటను సేకరిస్తున్నారని వాపోయారు. రైతే రాజు అంటూ ప్రభుత్వాలు ప్రకటిస్తాయి కానీ రైతులను పట్టించుకునే రాజులు ఎవరూ లేరు అంటూ తమ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి పత్తి రైతులను ఆదుకోవాలని పత్తి లో తేమ శాతం 20 ఉన్నా సిసిఐ ద్వారా కొనుగోలు చేయాలని, రైతులకు దగ్గరలో ఉండే స్థానిక జిన్నింగ్ మిల్లులలోనే పత్తిని అమ్ముకునే వెసులుబాటు కల్పించాలని రైతులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. తెలంగాణ పత్తి పంట రైతన్నలకు జరుగుతున్న అన్యాయానికి నిరసనగా చేపట్టిన జాతీయ రహదారి దిగ్బంధంలో వందలాది రైతులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

**కిసాన్ కపాస్ ఆప్ తో రైతుల బేజారు..**

రైతుల పండించిన పంటను అమ్ముకోవడానికి కిసాన్ కపాస్ యాప్ లో తప్పనిసరి స్లాట్ బుక్ చేయాలనే నిబంధనతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందరూ రైతుల దగ్గర స్మార్ట్ ఫోన్లు ఉండవు. అందరూ రైతులు చదువుకుని ఉండరు. అలాంటప్పుడు రైతులకు ఆప్ లో స్లాట్ బుక్ ఎలా చేసుకోవాలో తెలియడం లేదు. కిసాన్ కపాస్ ఆప్ విషయంలో రైతులకు సరైన అవగాహన లేక స్లాట్ బుక్ అవ్వక రైతులు తక్కువ ధరకు తమ పంటను దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. సీసీఐ సీఎండీ లలిత్ కుమార్ గుప్తా తీసుకువచ్చిన కొత్త నిబంధనలతో పత్తి రైతులకు సంకెళ్లు వేస్తున్నారని, ఈ విధానం ద్వారా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రైతు సంఘాల నాయకులు వాపోతున్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు







**సిర్గాపూర్ నవంబర్ 08(ప్రజాజ్యతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కద్పల్ గ్రామంలో శనివారం నాడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు ఘనంగా వేడుకలు చేసుకున్నారు. కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి టపాసులు పేల్చి సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మెన్ చిన్నపట్ల ప్రతాప్ రెడ్డి, నందు పటేల్, ఒంటరి నారాయణ్ రెడ్డి, కాంగ్రెస్ సినియర్ అధ్యక్షుడు బ్యాతయ్యా, కాంగ్రెస్ సీనియర్ యూత్ అధ్యక్షుడు మంగలి జగదీష్ ,కాంగ్రెస్ గ్రామ యూత్ అధ్యక్షుడు ఎల్.హన్మంతు, కాంగ్రెస్ నాయకులు చిన్నపట్ల రామ్ రెడ్డి, బాసిరెడ్డి గారి రామ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జక్కుల అరుణ్, మొహమ్మద్ హుస్సేన్ సిర్గాపూర్ తదితరులు పాల్గొన్నారు.

**కొండాపూర్ లో..**

**కొండాపూర్** ప్రజా జ్యోతి మండల కేంద్రంలో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యము, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు నిర్వహిస్తూ పేద ప్రజలను ఆదుకుంటున్నారని నాయకులు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు, కొండాపూర్ మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి, కొండాపూర్ మండల జనరల్ సెక్రెటరీ




నర్సింలు,పీఏసిఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి,మాజీ ఎంపిటిసి కిషన్ నాయక్, మండల నాయకులు సిహెచ్ నర్సింలు,కొండాపూర్ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్, గోపాల్,నాగేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన నవీన్ గుప్తా,,**

**శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 08:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా మెదక్ జిల్లా శివ్వంపేట మండల కాంగ్రెస్ ముఖ్య నేత పులిమామిడి నవీన్ గుప్తా తన క్యాంప్ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వారాల గణేష్,బిజిలిపురం సత్తయ్య, ప్రభు లింగం గౌడ్,కమలయ్య గారి వెంకటేష్,అరుణ్ స్వామి, ఈసారపు రాజు గౌడ్,లస్కర్ ఆంజనేయులు, కమ్మరి ఆచారి, రాములు, సద్దాం, ఆంజనేయులు, భాస్కర్,కార్తీక్,మహేష్,తదితర కాంగ్రెస్ నేతలు ఉన్నారు,

**ఏఎంసీ మాజీ డైరెక్టర్ శేరి వెంకట్ రెడ్డి**

**అందోలు, నవంబర్08, (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి గొప్ప నాయకుడని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఏఎంసి మాజీ డైరెక్టర్ శేరి వెంకటరెడ్డి కొనియాడారు. అందోలు మండలం కన్సాన్ పల్లి గ్రామంలో శేరి వెంకట్ రెడ్డి నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. తమ అభిమాన నాయకుడి జన్మదినం సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా ఏఎంసీ మాజీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం ప్రగతిపత్రంలో దూసుకుపోతుందని, రాష్ట్ర అభివృద్ధి విషయంలో నిర్లక్ష్యానికి ఎక్కడా తావు లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తికావస్తుందని ఈ స్వల్ప కాలంలోనే బిఆర్ఎస్ హయాంలో జరగని ఎన్నో పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ బాధ్యతలను భుజస్కందాలపై వేసుకొని, నిరుత్సాహంలో కూరుకుపోయిన పార్టీక్యాడర్ లో నూతనోత్తేజం నింపి, అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని తానై కేసీఆర్ ను దీటుగా ఎదుర్కొని పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చిన రేవంత్ రెడ్డి గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహిపాల్, వీరన్న, రమేష్ గౌడ్, కృష్ణ, నర్సింలు, బాల్ రాజ్ లు పాల్గొన్నారు.

**రాజపేట గ్రామంలో ...**

**కౌడిపల్లి ప్రజాజ్యోతి నవంబర్ 08 :** రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు రాజపేట గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు సందర్భంగా గ్రామ అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆయురారోగ్యా లతో ఎల్లపుడు సుఖసంతో షాలతో ఉండాలని అన్నారు. సిఎం జన్మదినం పురస్కరించుకొని రాజపేట్ గ్రామంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పచ్చి సీఎం జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు .ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు సుంకే సత్యనారాయ ముదిరాజ్,మండల నాయకులు కాశమ్మ వెంకటేష్ గౌడ్, కొట్టంల అశోక్ ముదిరాజ్,ఎరుకలి రమేష్, యాద గౌడ్, మున్నీర్ మంగళి చెన్నాయా, మండల నాయకులు కళ్లు భూషణం,అంతటి భూమేష్ ,తదితరులు ఉన్నారు.






**షేక్ పెట్ డివిజన్లో ..కల్వ ర్ 8. నవంబర్ ప్రజా జ్యోతి**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి. ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని షేక్ పెట్ డివిజన్లో ప్రచారంలో భాగంగా కల్వేర్ మండల కార్యకర్తలు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఏ రేవంత్ రెడ్డి సైకత శిల్పాన్ని" తయారు చేయించడం జరిగింది ఈ కార్యక్రమానికి కల్వేర్ మండలం ఇంచార్జ్ మల్దొడ్డి తుకారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు వీరిశెట్టి పన్నాటి రమేష్ మాజీ సర్పంచ్ పోచయ్య బండారి సాయిలు మల్దొడ్డి విట్టల్ నాగరాజు కలిసి కేక్ కట్ చేసి శ్రీ ఏ రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. కార్యక్రమంలో తో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నవ వధూ..వరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి



**కొల్చారం (ప్రజాజ్యోతి) నవంబర్ 08 :**
హైదరాబాద్ హిమాయత్ నగర్ జె పిఎల్ కన్వీన్షన్ లో శనివారం మండలంలోని అంసాన్ పల్లి గ్రామానికి చెందిన మాజీ డీసీఎం ఎస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి కుమారుడు కిరణ్ కుమార్ రెడ్డి తో శైలశ్రీ కీ జరిగిన వివాహనికి నర్సాపూర్ శాసనసభ్యులు వాకిటి సునీతా లక్ష్మారెడ్డి హాజరై నవ దంపతులను అక్షంతలు వేసి ఆశీర్వదిం చారు, ఆమె వెంట బీఆర్ఎస్ శ్రేణులు మాజీ జడ్పీ కో అప్షన్ మెంబర్ మన్సూర్ , సంతోష్ మేఘమాల ,పాశం శ్రీనివాస్ రెడ్డి , శ్రీనివాస్ గౌడ్, కొమ్ముల యాదగౌడ్ , పడిగే నర్సిములు, గౌరీశంకర్, మోహినోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నవీన్ గుప్తా



శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 8: శివ్వంపేట మండల కేంద్రం చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు వర్రె మల్లేష్ మామ సత్తయ్య లక్ష్మీల కుమారుడు వివాహానికి హాజరై నూతన వధూవరులు స్వామి,అఖిల ను ఆశీర్వదించిన శివ్వంపేట మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,అనంతరం పిలుట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవరెడ్డి కుమారుడు పటాన్చెరు ఇస్నాపూర్ లో నిర్మించుకున్న నూతన గృహ ప్రవేశానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమంలో వారాలు గణేష్,వజ్జ శీను,ఈసారిపు రాజు గౌడ్,మురళి,సతీష్,దినేష్ రెడ్డి,మహేష్,కార్తీక్, భరత్, నరసింహ గౌడ్, తదితరులు ఉన్నారు.







# విద్యార్థుల చిరునవ్వుల కొరకై సమత స్కూల్ విహారయాత్ర

## ఆనందంగా చిరునవ్వులతో చిందులేసిన విద్యార్థులు

**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని మన్సన్ పల్లి గ్రామ సమతా పాఠశాల విద్యార్థుల కోసం ఓషన్ పార్క్, హైదరాబాద్‌కు విద్యా విహార యాత్రను నిర్వహించింది. ఈ విహారం విద్యార్థులకు తరగతి గదికి బయట సరదాగా నేర్చుకునే అనుభవాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.విభిన్న తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, పార్క్‌లోని నీటి ఆటలు, వినోద కార్యక్రమాలు మరియు అందమైన వాతావరణాన్ని ఆస్వాదించారు. ఈ యాత్ర ద్వారా వారు వినోదం, భద్రతా నియమాలు, బృందపని గురించి అవగాహన పొందారు. ఈ విహారయాత్రలో పాఠశాల యజమాన్యం ఉపాధ్యాయులు అన్ని భద్రతా చర్యలను పాటించడంతో శనివారం విద్యా పరంగా,వినోదాత్మకంగా మారింది. ఈ విహారం విద్యార్థులందరికీ చిరునవ్వులు, ఆనందం మరియు మధురమైన జ్ఞాపకాలను మిగిల్చింది.విహార యాత్రలో కరెస్పాండెంట్ సి. దావల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటాం..

**కల్హే ర్. 8. నవంబర్ ప్రజా జ్యోతి.**
సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన రవి గౌడ్ మాట్లాడుతూ మండల ప్రజలకు ప్రతివెళ అందుబాటులో ఉంటామని. అన్ని రకాల సహాయ సహకారాలు అందించడానికి పోలీస్ సిబ్బంది ముందుంటుందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అలాగే యువత ఆన్లైన్ బెట్టింగులకు. ఆన్లైన్ గేమ్ లో జూదములకు మరియు గంజాయి మాదకద్రవ్యాలు వంటి సేవనులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎవరైనా అలాంటి చర్యలు చేస్తున్నట్లు సమాచారం అందించిన వారి యొక్క గోప్యతను ఉంచి బాధ్యులైన వారికి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని. హెచ్చరించారు ప్రతి ఒక్కరూ కలిసి మెలసీగా. చిన్న చిన్న దొంగతనాలు. చీటికిమాటికి గొడవలు వంటి ప్రయత్నాలు చేసి వారికి ఉపేక్షించడం జరగదని అలాంటి వారిపై తగు చర్యలు ఉండగలవని . యువత ఆన్లైన్ బెట్టింగ్లకు గాని ఆన్లైన్ మోసాలకు గురి కావద్దని గత కొన్ని రోజుల క్రితం మా శాఖకు చెందిన యువ పోలీస్. కల్హే ర్. గ్రామానికి చెందిన. కొతారి సందీప్. ఆన్లైన్ బెట్టింగ్ మోసగాళ్ల చేత మోసగించబడి. ప్రాణాలు పోగొట్టుకోవడం గమనించిన గలరని .యువతకు సూచించారు

